RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, ఆగస్టు 6, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 96 | పేజీలు: 8 | వెల : రూ.1



**సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్**

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

- ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్
- రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు
- యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం



## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

- హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు
- సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్
- దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్
- తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు



## హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ.. 8 ప్రముఖ కాలేజీల అక్రమాల రట్టు!

- నకిలీ ఎన్ఓసీ పత్రాలను తయారు చేసిన ముఠా గుట్టు రట్టు
- ఇంటర్ బోర్డు అనుమతుల కోసం దొంగ సంతకాలతో నకిలీ ఎన్ఓసీలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు





## ఏఐ ఆధారిత ‘డయల్-112’ అత్యవసర సేవలు ప్రారంభం

### తెలంగాణ పోలీసు శాఖ నెక్స్ట్ జనరేషన్ వేదిక అందుబాటులోకి

### కాల్ ప్రాసెసింగ్ సమయం 30% తగ్గింపు.. 10 నిమిషాల 30 సెకన్లలో సగటు స్పందన

హైదరాబాద్, ఆగస్టు 5:లి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ నెక్స్ట్ జనరేషన్ లిటీజీ––ఈఆర్ఎస్ఎస్ (TG-ERSS) డయల్–112లి వ్యవస్థను ప్రారంభించింది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)లో డీజీపీ సి.వి. ఆనంద్ ఈ ఆధునిక సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌లో తెలంగాణ మరో కీలక అడుగు వేసిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తొలి రక్షణ కవచంగా లిడయల్–112లి పనిచేస్తుందని, ప్రతి అత్యవసర కాల్‌కు వేగంగా స్పందించడమే లక్ష్యమని చెప్పారు. ప్రస్తుతం లిపోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా భద్రత, శిశు సంక్షేమం,

- మిగతా 2వ పేజీలో

# తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపునకు అనుమతులు ఇప్పించాలి

### కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ:లి ప్రాణహిత నదిపై ప్రతిపాదిత తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. ఢిల్లీలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన కేంద్ర మంత్రితో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను లేఖ రాసిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఆ లేఖను ప్రధానమంత్రి కార్యాలయం జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపిందని తెలిపారు. గతంలో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి ఒప్పందం కుదిరిందని, అనంతరం 148 నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుపై పుణెలోని కేంద్ర జల మరియు విద్యుత్ పరిశోధన కేంద్రం అధ్యయనం నిర్వహించిందని వివరించారు. ఆ అధ్యయనం ప్రకారం 148 మీటర్లు, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపు ప్రభావంలో పెద్దగా తేడా లేదని, ముంపులో సగానికి పైగా నదీగర్భంలోనే ఉంటుందని సీఎం తెలిపారు. అయితే 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీటి సరఫరా సాధ్యం కాదని, 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేయవచ్చని చెప్పారు. దీంతో విద్యుత్ వినియోగ భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ ఎత్తును 150 నుంచి 152 మీటర్ల వరకు పెంచేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ అంశంపై తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల అధికారులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సాగునీటి సౌకర్యం విస్తరిస్తుందని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని తెలిపారు. ముందుగా కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభిస్తామని, అనంతరం రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు ఎంపీలు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ప్రిన్సిపల్ కార్యదర్శి ఈ. శ్రీధర్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## 22ఏ భూముల పేరుతో ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

### కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు

### కలెక్టర్లు, రెవెన్యూ అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 5 (వాయిస్ టుడే): రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికి, ఏ నిజమైన భూహక్కుదారుడికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ‌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడడంతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 22ఏ భూముల అంశంపై అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు, మీడియా కథనాలు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా లికొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా

- మిగతా 2వ పేజీలో

## క్రీడారంగంలో కొత్త అధ్యాయం.. కోస్తాంధ్రకు గర్వకారణం

### విశాఖలో పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌కు శంకుస్థాపన

### భావి ఛాంపియన్లకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించడమే లక్ష్యం



విశాఖపట్నం, ఆగస్టు 5: తెలుగు నేల గర్వించదగ్గ అంతర్జాతీయ క్రీడాకారిణి లిపీవీ సింధులి మరో చారిత్రాత్మక అడుగు వేశారు. విశాఖపట్నం వేదికగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్న లి‘పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్’లి అకాడమీకి బుధవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. పీవీ సింధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రతిష్టాత్మక స్పోర్ట్స్ అకాడమీ ద్వారా భావి తరాల క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణ అందించనున్నారు. విశాఖలోని లితోటగరువు ప్రాంతంలోలి నిర్మించనున్న ఈ అకాడమీ నిర్మాణ పనులకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి లినారా లోకేశ్‌లి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవీ సింధు, ఆమె కుటుంబ సభ్యులు, రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి లిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు లిపల్లా శ్రీనివాసరావులి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అకాడమీ భవన నమూనాలు, క్రీడాకారులకు అందుబాటులోకి రానున్న ఆధునిక సదుపాయాలను మంత్రి లోకేశ్ పరిశీలించారు. ప్రాజెక్టు లక్ష్యాలు,

- మిగతా 2వ పేజీలో

## టీ కాంగ్రెస్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి

### రెండు స్థానాల్లో విజయం లక్ష్యంగా వ్యూహాలు

### టికెట్ కోసం సీనియర్లు, యువ నేతల మధ్య తీవ్ర పోటీ

హైదరాబాద్, ఆగస్టు 5 (వాయిస్ టుడే):లి తెలంగాణ రాజకీయాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న కీలక ఎన్నిక కావడంతో రెండు పట్టభద్రుల స్థానాల్లో విజయం సాధించడాన్ని ఆ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవల జరిగిన కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై నేతలు సమీక్షించినట్లు సమాచారం. రెండు స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అధిష్టానం ముఖ్య నేతలకు సూచించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంపై ఆసక్తి**

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాల్లో



గుర్తింపు ఉన్న నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ స్థానానికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధిగా గుర్తింపు ఉన్న లిహర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ లిలిసామ రామ్మోహన్ రెడ్డి, టీఎస్‌ఏటీ చైర్మన్ లిలిశివసేనారెడ్డి,

- మిగతా 2వ పేజీలో

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, ఆగస్టు 6, 2026

# ఏఐ ఆధారిత 'డయల్-112' అత్యవసర సేవలు ప్రారంభం

విపత్తు నిర్వహణ సేవలను ఒకే జాతీయ అత్యవసర నంబర్ '112'తో అనుసంధానంలి చేసినట్లు అధికారులు తెలిపారు.

**ఏఐతో వేగవంతమైన సేవలు**

నూతన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగిస్తున్నారు. స్పామ్, సైలెంట్, అనవసర కాల్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి వేరు చేయడంతో పాటు, అత్యవసర కాల్స్‌కు ప్రాధాన్యం ఇస్తుంది. కాల్ స్వభావాన్ని విశ్లేషించి సంబంధిత విభాగానికి ఆటోమేటిక్‌గా మళ్లించే విధంగా వ్యవస్థను రూపొందించారు. అలాగే లివాయిస్-టు-టెక్స్ట్‌లి సాంకేతికత ద్వారా కాలర్ చెప్పిన వివరాలను స్వయంచాలకంగా పాఠ్యరూపంలోకి మార్చే సదుపాయం కల్పించారు. లిలోకేషన్ బేస్డ్ సర్వీసెస్ (ఎల్‌బీఎస్), అడ్వాన్స్‌డ్ లోకేషన్ సర్వీసెస్ (ఏఎల్ఎస్), గూగుల్ మ్యాప్స్‌లి సహాయంతో ప్రస్తుతం 94 శాతం కాలర్ల స్థానాన్ని ఖచ్చితంగా గుర్తిస్తున్నట్లు వెల్లడించారు.

**30 శాతం తగ్గిన కాల్ ప్రాసెసింగ్ సమయం**

ఏఐ ఆధారిత సాంకేతికతతో కాల్ ప్రాసెసింగ్ సమయం సుమారు లి30 శాతం తగ్గిందనిలి అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర ఘటనలకు లిసగటున 10 నిమిషాల 30 సెకన్లలో స్పందిస్తున్నామనిలి, ఇది జాతీయ సగటుతో పోలిస్తే మెరుగైన పనితీరని పేర్కొన్నారు.

**లిత్వరలో 'ఏరియల్ ఫస్ట్ రెస్పాండర్'గా డ్రోన్లు**

అత్యవసర సేవలను మరింత వేగవంతం చేసేందుకు పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ల పరిధిలో డ్రోన్లను లి'ఏరియల్ ఫస్ట్ రెస్పాండర్లుగా'లి వినియోగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, టీజీసీఎస్‌బీ ఁ ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్, డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు, హైదరాబాద్ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్, సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, మల్కాజిగిరి సీపీ బి. సుమతి, టీజీఐసీసీసీ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సీఐడీ డీజీ చారూ సిన్హా తదితరులు పాల్గొన్నారు.



# 22ఏ భూముల పేరుతో ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు



22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదనిలి స్పష్టం చేశారు. వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం అవాస్తవమని పేర్కొన్నారు. 22ఏ అంశంలో ముఖ్యమంత్రి ఆలోచనలు, ప్రభుత్వ విధానాలను అధికారులు పూర్తిగా అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలని మంత్రి సూచించారు. అర్హులైన వ్యక్తులకు న్యాయం చేయడం ఎంత ముఖ్యమో, ప్రభుత్వ భూములను రక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, రికార్డులు, వాస్తవాలు, చట్టపరమైన అంశాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు.

**దరఖాస్తులు నిర్ణీత గడువులో పరిష్కరించాలి**

22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన 22ఏ సంబంధిత దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. హైకోర్టు సూచించిన 45 రోజుల గడువులోనే 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కార ప్రక్రియ పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేయాలి**

ప్రభుత్వ భూముల పరిరక్షణ ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేశారు. ప్రజల హక్కులు, ప్రభుత్వ ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్--మల్కాజిగిరి అదనపు కలెక్టర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

**ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్**

**1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు**

**యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్**

**సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

# హైదరాబాద్‌లో దక్షిణ భారత శాశ్వత సుప్రీంకోర్టు ధర్మాసనం ఏర్పాటు చేయాలి

**రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్**

**న్యాయమూర్తుల సంఖ్య పెంపు ఁ**

**సరైన నిర్ణయం.. ప్రజలకు న్యాయం మరింత చేరువ కావాలి**



న్యూఢిల్లీ, ఆగస్టు 5: సుప్రీంకోర్టులో పెరుగుతున్న కేసుల భారాన్ని తగ్గించేందుకు న్యాయమూర్తుల సంఖ్యను లి33 నుంచి 37కు పెంచడం సరైన నిర్ణయమనిలి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు లివద్దిరాజు రవిచంద్రలి అన్నారు. సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ--2026 బిల్లులి పై బుధవారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో లి92 వేలకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయనిలి, ఈ నేపథ్యంలో న్యాయమూర్తుల సంఖ్య పెంపు ద్వారా మరిన్ని ధర్మాసనాలు ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. రాజ్యాంగ ధర్మాసనాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు కూడా ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఎంపీ స్పష్టం చేశారు.

**దక్షిణ భారత ప్రజలకు న్యాయం చేరువ కావాలి**

న్యాయమూర్తుల సంఖ్య పెంపుతో పాటు దక్షిణ భారతదేశంలో ఒక లిశాశ్వత సుప్రీంకోర్టు ధర్మాసనం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనిలి ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దక్షిణ భారత ప్రజలు ముఖ్యమైన కేసుల కోసం ఢిల్లీకి రావాల్సి వస్తోందని అన్నారు. సాధారణ రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రయాణం, వసతి, న్యాయవాదుల ఖర్చులు భారంగా మారుతున్నాయని తెలిపారు. "న్యాయం అందరికీ సమానంగా ఉండాలంటే, న్యాయం పొందే అవకాశం కూడా అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలి"లి అని ఆయన అన్నారు.

**హైదరాబాద్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి**

దక్షిణ భారతదేశానికి శాశ్వత సుప్రీంకోర్టు ధర్మాసనం ఏర్పాటు చేయడానికి లిహైదరాబాద్ అత్యంత అనువైన నగరమనిలి ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. హైదరాబాద్ భౌగోళికంగా దక్షిణాది రాష్ట్రాలకు మధ్యలో ఉందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రాంతాల ప్రజలు సులభంగా చేరుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, శాస్త్ర--సాంకేతిక పరిశోధనా సంస్థలు, ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన అనేక సంస్థలు ఉన్నాయని వివరించారు. సాఫ్ట్‌వేర్, ఆవిష్కరణలు, పరిశోధన, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో హైదరాబాద్ దేశంలోనే కీలక కేంద్రంగా ఎదిగిందని చెప్పారు.

**దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనం**

హైదరాబాద్‌లో హిందీ మాట్లాడే ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, అధికారులు సౌకర్యవంతంగా ఉండేందుకు ఈ నగరం అనుకూలమని ఎంపీ తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు ఒక మంచి ప్రారంభమని, అయితే న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడం అసలైన సంస్కరణ అవుతుందని అన్నారు. హైదరాబాద్‌లో దక్షిణ భారతదేశానికి శాశ్వత సుప్రీంకోర్టు ధర్మాసనం ఏర్పాటు చేయడం కేవలం తెలంగాణకు సంబంధించిన అంశం కాదని, దక్షిణ భారత ప్రజల దశాబ్దాల న్యాయమైన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ చర్య ద్వారా ప్రజలకు లిత్వరితగతిన, తక్కువ ఖర్చుతో, సులభంగా న్యాయం అందుతుందనిలి ఆయన అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ--2026 బిల్లుతో పాటు హైదరాబాద్‌లో శాశ్వత సుప్రీంకోర్టు ధర్మాసనం ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ వేదికగా బీఆర్ఎస్ తరఫున ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

## క్రీడారంగంలో కొత్త అధ్యాయం.. కోస్తాంధ్రకు గర్వకారణం

నిర్మాణ ప్రణాళికలపై పీవీ సింధుతో చర్చించారు. ఈ అకాడమీ కేవలం బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రంగానే కాకుండా బహుళ క్రీడలకు వేదికగా అభివృద్ధి చెందనుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బ్యాడ్మింటన్ కోర్టులు, హైపర్‌ఫార్మెన్స్ కోచింగ్, స్పోర్ట్స్ సైన్స్ విభాగాలు, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. క్రీడాకారుల కోసం ఫిజియోథెరపీ, వైద్య సేవలు, పౌష్టికాహార మద్దతు, రికవరీ సదుపాయాలు, ఆధునిక శిక్షణ సాంకేతికతలు అందుబాటులో ఉంటాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే యువ క్రీడాకారులకు క్యాంపస్‌లోనే వసతి సౌకర్యాలు కల్పించనున్నారు. తన క్రీడా ప్రయాణంలో ఎదురైన సవాళ్లు, కోచ్‌లు అందించిన ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకుంటూ పీవీ సింధు ఈ అకాడమీకి శ్రీకారం చుట్టారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, అవకాశాలు కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

**విశాఖకు కొత్త గుర్తింపు**

ఒలింపిక్స్‌లో రజత, కాంస్య పతకాలు సాధించి దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన పీవీ సింధు, క్రీడారంగ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నంలో ఈ అకాడమీ ఏర్పాటుతో కోస్తాంధ్ర ప్రాంతం ప్రముఖ స్పోర్ట్స్ హబ్‌గా ఎదిగే అవకాశం ఉందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. భవిష్యత్‌లో ఈ కేంద్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించే అనేక మంది క్రీడా ప్రతిభలు వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## టీ కాంగ్రెస్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి



యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి పేర్లు చర్చలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత లిగౌరీ సతీష్, లిలిమన్నే జీవన్ రెడ్డిలి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానంలోనూ పోటీ**

కాంగ్రెస్‌కు బలమైన ప్రాంతంగా భావించే నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం లోనూ టికెట్ కోసం పోటీ పెరిగింది. ఈ ప్రాంతం నుంచి పలువురు సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహిస్తుండటంతో అభ్యర్థి ఎంపికపై ఆసక్తి నెలకొంది. ఈ స్థానం నుంచి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు లిగుత్తా అమిత్ రెడ్డిలి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేపథ్యం ఉన్న లిచనగాని దయాకర్‌లి కూడా టికెట్ రేసులో ఉన్నట్లు సమాచారం. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ లిఇందిరలి పేరు కూడా ఈ నియోజకవర్గం నుంచి పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**గెలుపు అవకాశాలే ప్రామాణికం**

అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయి బలం, ఉద్యమ నేపథ్యం, పట్టభద్రుల్లో ఉన్న ఆదరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు నిర్ణయంపైనే ఆశావహుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. చివరకు ఎమ్మెల్సీ టికెట్ ఎవరికి దక్కుతుందన్నది తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ప్రస్తుతం ఆసక్తికర అంశంగా మారింది.



## కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య 'క్షుద్ర పూజల' రాజకీయ దుమారం

**హరీశ్‌పై కాంగ్రెస్ ఆరోపణలు.. ఖండించిన బీఆర్ఎస్ వర్గం**

**డైవర్షన్ పాలిటిక్స్ అంటూ పరస్పర విమర్శలు**

హైదరాబాద్, ఆగస్టు 5 (వాయిస్ టుడే): తెలంగాణ రాజకీయాల్లో మరో వివాదం తెరపైకి వచ్చింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య లిక్షుద్ర పూజల ఆరోపణలపై మాటల యుద్ధంలి కొనసాగుతోంది. ఆధునిక సాంకేతిక యుగంలో ఇలాంటి అంశాలు రాజకీయ చర్చకు రావడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని ఆలయాలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అయితే ఈ పర్యటనల వెనుక మరో ఉద్దేశం ఉందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. హరీశ్‌రావు పుణ్యక్షేత్రాల సందర్శన పేరుతో క్షుద్ర పూజలు చేశారని కొందరు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ అంశంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. తనపై వస్తున్న ఆరోపణలపై హరీశ్‌రావు ఇప్పటికే స్పందించినట్లు ఆయన వర్గం నేతలు తెలిపారు. క్షుద్ర పూజలు చేశానంటూ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలకు న్యాయపరమైన నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారు క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇటీవల హరీశ్‌రావు కుటుంబంతో కలిసి పలు ఆలయాలను సందర్శించడం సాధారణ ఆధ్యాత్మిక పర్యటన మాత్రమేనని ఆయన అనుచరులు చెబుతున్నారు. అయితే ఈ అంశం రాజకీయ విమర్శలకు దారి తీయడంతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత ముదురుతుందా? లేక ఇక్కడితో ముగుస్తుందా? అన్నది రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంది.

# తల్లిపాలు - శిశువు తొలి హక్కు

**ఆరోగ్యవంతమైన భారతానికి తొలి అడుగు**

**ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రత్యేకం...**

**ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిపుణురాలు**

**డాక్టర్ దీప్తి దండమూడి**



నాగారం, ఆగష్టు, 5:–(వాయిస్ టుడే): "తల్లిపాలు కేవలం ఆహారం కాదు... అవి జీవన రక్షణ, ప్రేమ, పోషణ, భవిష్యత్తు ఆరోగ్యానికి శాశ్వత భద్రతా కవచం," అని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవం ప్రతి కుటుంబానికి, ప్రతి సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది. తల్లిపాలు అనేవి శిశువు ఆకలిని తీర్చే ఆహారం మాత్రమే కాదు; అవి శిశువు జీవితానికి తొలి రక్షణ, ఆరోగ్యానికి బలమైన పునాది, తల్లి ప్రేమకు ప్రతీక, ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం. ఆధునిక వైద్యశాస్త్రం, ఆయుర్వేదం, సనాతన ధర్మం –– అన్నీ ఒకే స్వరంతో తల్లిపాల విశిష్టతను చాటిచెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనల ప్రకారం శిశువు పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. ఈ కాలంలో తల్లిపాలే సంపూర్ణ పోషకాహారం. ఈ ఆరు నెలలు శిశువు శారీరక, మానసిక, మేధో వికాసానికి అత్యంత కీలకమైనవి.

ప్రసవం అనంతరం వచ్చే పసుపు రంగు తొలి పాలు కోలాస్ట్రం శిశువుకు లభించే తొలి సహజ ఔషధం. ఇందులోని ప్రతిరక్షకాలు శిశువు రోగనిరోధక శక్తిని పెంపొందించి వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి సంక్రమణల నుంచి రక్షిస్తాయి. తల్లిపాలు తాగే పిల్లల్లో అలర్జీలు, ఆస్తమా, చెవి ఇన్‌ఫెక్షన్లు, జీర్ణ సమస్యలు తక్కువగా కనిపిస్తాయి. భవిష్యత్తులో మధుమేహం, ఊబకాయం, అధిక రక్తపోటు వంటి వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా తల్లిపాలు బిడ్డ మేధస్సు, జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. తల్లి ఒడిలో పాలుతాగే ప్రతి క్షణం శిశువుకు ప్రేమ, భద్రత, ఆప్యాయతను అందిస్తుంది. ఈ అనుబంధం జీవితాంతం నిలిచే బలమైన భావోద్వేగ బంధానికి పునాది వేస్తుంది. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ప్రసవానంతర రక్తస్రావం తగ్గడం, గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, అదనపు బరువు తగ్గడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే మానసిక ప్రశాంతత పెరిగి, ప్రసవానంతర ఒత్తిడి తగ్గేందుకు దోహదపడుతుంది. ప్రసవం జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలి. సాధారణ ప్రసవం అయితే తొలి గంటలోనే, సిజేరియన్ ప్రసవం అయితే తల్లి ఆరోగ్య పరిస్థితి అనుమతించిన వెంటనే పాలివ్వాలి. ప్రతి రెండు నుంచి మూడు గంటలకు ఒకసారి లేదా బిడ్డకు అవసరమైనప్పుడల్లా పాలివ్వడం మంచిది. పాలు తాగిన తర్వాత బిడ్డను భుజంపై ఉంచి మెల్లగా జోకొట్టడం వల్ల గాలి బయటకు వెళ్లి వాంతులు వచ్చే అవకాశం తగ్గుతుంది. తల్లి అనారోగ్యంగా ఉంటే పాలు ఇవ్వకూడదని, తొలి పాలను పారబోయాలని, ఆవు లేదా గేదె పాలు మంచివని ప్రచారంలో ఉన్న అపోహలు శాస్త్రీయ ఆధారాలు లేనివని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గర్భధారణ సమయంలోనే తల్లిపాల ప్రాముఖ్యతపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం అవసరం. తల్లిపాలు కోట్ల రూపాయలు వెచ్చించినా కొనలేని ప్రకృతి ప్రసాదం. ఏ పరిశ్రమ తయారు చేయలేని సంపూర్ణ పోషకాహారం. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలను అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబానికి, సమాజానికి, దేశానికి బలమైన పునాది వేస్తుంది. ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం ఒక ప్రతిజ్ఞ చేయాలి –– "తల్లిపాలను కాపాడుకుందాం... ప్రోత్సహిద్దాం... ప్రతి శిశువుకు తల్లిపాల హక్కును అందిద్దాం." అందిద్దామని డాక్టర్ దీప్తి దండమూడి అన్నారు.



## ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా పనిచేసే నాయకులు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 05(వాయిస్ టుడే): అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సూరారం డివిజన్ కు చెందిన ఇద్దరు నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దరఖాస్తుదార కుటుంబసభ్యులకు అందజేశారు.

ఎల్వోసీ మంజూరు లబ్దిదారుల వివరాలు :–

129 – జీడిమెట్ల డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన రాజేంద్రన్ దివ్యాన తండ్రి శ్రీధరన్ రాజేంద్రన్ (రూ.2,75,000/– లక్షలు). 129 – జీడిమెట్ల డివిజన్ విశ్వకర్మ కాలనీ అశోక్ కుమార్ పండిత్ తండ్రి సీతారామ్ పండిత్ (రూ.3,50,000/– లక్షలు)..

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, జీవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెట్టుగూడలో భక్తిశ్రద్ధలతో పలహారం బండి ఊరేగింపు

నాచారం (వాయిస్ టుడే):ఉజ్జయిని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో మెట్టుగూడ డివిజన్‌లో 10వ సంవత్సరం పలహారం బండి ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. చింతల రాజేంద్ర ముదిరాజ్ (రాజేష్) (బీజేపీ మెట్టుగూడ డివిజన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్––మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాము వర్మ, ఏవీ శ్రీధర్ రావు, రామకృష్ణ, ఉదయ్, భానుమతి, మంజుల, రాజేష్ నాయర్ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## రంగధాముని చెరువు అభివృద్ధిపై ఎమ్మెల్యే మాధవరం, హైడ్రా కమిషనర్ సమీక్ష



కూకట్‌పల్లి: ఆగస్టు5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి రంగధాముని చెరువును సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాబోయే బతుకమ్మ, వినాయక చవితి పండుగల నేపథ్యంలో చెరువు వద్ద జరిగే బతుకమ్మ వేడుకలు, వినాయక విగ్రహాల నిమజ్జనాలకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ, చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, పోలీసు, హైడ్రా, వాటర్ వర్క్స్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార యాత్రలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**




కుత్బుల్లాపూర్ ఆగష్టు 5(వాయిస్ టుడే): కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాదిమందితో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 6 నుండి 14 వరకు జరిగే ప్రచార యాత్రలను జయప్రదం చేయాలని కోరుతూ నేడు షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ప్రచార యాత్ర గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కె స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం నిత్యవసర ధరలు తగ్గించడంలో విఫలమైందని, కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని, విద్య వ్యవస్థను మొత్తం భ్రష్టు పట్టించిందని, యువజన కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వీటన్నిటి ఫలితమే నేడు ప్రజలు పోరాటాలకు సిద్ధమై ఉన్నారని ఆ పోరాటాలకు నాయకత్వం వహించడానికి కమ్యూనిస్టు పార్టీ సిద్ధమైందని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుండి బిజెపి ప్రభుత్వం ఏర్పడే వరకు 46 లక్షల కోట్లు అప్పుయితే బిజెపి వచ్చి 12 ఏళ్ల కాలంలోనే లక్ష కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. అప్పు చేయడమే కాకుండా ధరలను పెంచి టాక్స్ ల పేరుతో ప్రజల నుంచి లక్షల కోట్లను వసూలు చేసిందని, ఇన్ని లక్షల కోట్లతో ఎలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్మించకపోగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రుడైన ఆదానికి మోడీ అమ్మివేశాడని దీనివల్లే నేడు అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమై ప్రజల తిరుగుబాటుకు కారణం అవుతుందని అన్నారు. ఇలా మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తూ సెప్టెంబర్ ఒకటి నాడు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమాలు జయప్రదం చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని కావున ప్రజలందరూ ప్రచార యాత్రలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటి యు సి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు సుంకిరెడ్డి మల్లేష్ మహేందర్ మజ్జి గౌరీ పవన్ చంద్రయ్య రమేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.



## భౌరంపేట్ అభివృద్ధిపై ఎమ్మెల్యే కె.పి. వివేకానంద దృష్టి

**– ప్రజా సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే**

కుత్బుల్లాపూర్ ఆగష్టు 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ గ్రామంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్థానిక ప్రజలు, నాయకులు, గ్రామ పెద్దలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు, సరిగా లేకపోయిన డ్రైనేజీ వ్యవస్థ, రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో చర్చించి, వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ కాలనీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్ ఆగష్టు 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులు కలిసి, కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు. శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ఉషోదయ కాలనీ సంక్షేమ సంఘం ( వెల్ఫేర్ అసోసియేషన్) సభ్యులు కాలనీలోని పలు సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసి పరిష్కరించాలని కోరారు. అనంతరం పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగష్టు 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పరిధిలోని సాయిబాబా నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా హన్మంతన్న చందు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికిరణ్ పటేల్, డీసీసీ కమిటీ సభ్యులు గోరికర్ కరణ్, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ గఫ్ఫార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింహా గౌడ్, రాజిరెడ్డి, రాంచందర్, నగేష్ రెడ్డి, అంజిరెడ్డి, రాజు చారి, హరి, యాసిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు జానీ, అజ్జు, సన్నీ, శ్రీకాంత్, మాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కైతలాపూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### నిజమైన నిరుపేదలకే ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

కూకట్‌పల్లి: ఆగస్టు 5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం కైతలాపూర్‌లోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించి అక్కడి సమస్యలను అధికారులతో సమీక్షించారు. పరిసరాల్లో అపరిశుభ్రత కారణంగా విషసర్పాలు నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయని, వెంటనే శుభ్రత చర్యలు చేపట్టి ప్రహరీ గోడ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక నిరుపేదలకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడం సరికాదన్నారు. కైతలాపూర్‌కు చెందిన సుమారు 87 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారని, వారికి పారదర్శకంగా ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగితే ప్రజల తరఫున పోరాడుతానని, అవసరమైతే ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తానని అన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలోని షట్టర్ల విక్రయంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అపార్ట్‌మెంట్ నిర్వహణ కోసం వాటిని నివాసితులకు కేటాయించేలా జీవో జారీ చేశామని, దానిని విస్మరించి షట్టర్లను విక్రయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీజేపీ నాయకులు, వాటర్ వర్క్స్, హౌసింగ్ బోర్డు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## మోతీనగర్‌లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటన

### కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖాన సమస్యల పరిష్కారానికి హామీ

కూకట్‌పల్లి: ఆగస్టు 5(వాయిస్ టుడే): రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం మోతీనగర్ డివిజన్‌లో పర్యటించి పాండురంగానగర్‌లోని కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరావు, ఎంపీ అభివృద్ధి నిధులు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాండురంగానగర్ బస్తీ దవాఖానను సందర్శించి టాయిలెట్ల దుస్థితిని పరిశీలించిన ఆయన, వాటి మరమ్మతులకు అవసరమైన నిధులను వ్యక్తిగతంగా అందించి త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని ప్రకటించారు. తదనంతరం శ్రీ పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయానికి ఎలక్ట్రికల్ సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## రంగధాముని చెరువు అభివృద్ధికి బండి రమేష్ చొరవ.. హైడ్రా కమిషనర్‌తో కలిసి పరిశీలన

కూకట్‌పల్లి, ఆగస్టు 5: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి రంగధాముని చెరువును సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ, వినాయక చవితి పండుగల నేపథ్యంలో చెరువు వద్ద పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ట్రాఫిక్, భద్రత తదితర మౌలిక సదుపాయాలను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్ అవసరాల దృష్ట్యా సుమారు 10 ఎకరాల భూమిని వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు కేటాయించాలని కోరారు. దీనిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ, చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలతో కళాశాలలకు అనుమతులా?

### – సమగ్ర విచారణ జరిపి నిందితులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

### – ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కార్తీక్ డిమాండ్




కూకట్‌పల్లి, ఆగస్టు 5(వాయిస్ టుడే): రాష్ట్రంలో నకిలీ ఫైర్ ఎన్‌ఓసీ లతో ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు అనుమతులు పొందడం అత్యంత తీవ్రమైన నేరమని, ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కళాశాల యాజమాన్యాలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ?హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ ఫైర్ ఎన్‌ఓసీ పత్రాలను ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించడం విద్యా వ్యవస్థలోని నిర్లక్ష్యానికి, అక్రమాలకు పరాకాష్ట అని విమర్శించారు. ఈ వ్యవహారంలో బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ?ఆ 8 కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని ఫోర్జరీ పత్రాల వ్యవహారంలో అధికారులు ఇప్పటికే స్పందించి నిబంధనలు ఉల్లంఘించిన 8 కళాశాలలపై కేసులు నమోదు చేయడం, వాటి గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ స్వాగతిస్తోందని కార్తీక్ తెలిపారు. ?బర్కత్‌పురలోని హైందవీ జూనియర్ కాలేజీ, ఎస్ఆర్‌నగర్‌లోని రెసోనెన్స్ కాలేజీ, మెహిదీపట్నంలోని ప్రియాంక జూనియర్ కాలేజీ, విద్యానగర్‌లోని మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ, చంద్రాయణగుట్టలోని శ్రీచైతన్య కాలేజీ, చిక్కడపల్లిలోని న్యూ ఎరా కాలేజీ, శివరాంపల్లిలోని షాహీన్ కాలేజీ, తెల్లాపూర్‌లోని వశిష్ట జూనియర్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ డ్రైవ్ చేపట్టాలి విచారణను కేవలం ఈ ఎనిమిది కళాశాలలకే పరిమితం చేయకూడదని, ఇప్పటికే మరో 60 కళాశాలల ఎన్‌ఓసీలను అధికారులు పరిశీలిస్తున్నట్లు రావడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ, భవన భద్రత, ప్రభుత్వ అనుమతులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యా మండలికి స్పష్టం చేశారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం: బండి రమేష్



కూకట్‌పల్లి, ఆగస్టు 5(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నిరాధారమని, ఆయన నిర్వహించిన మీడియా సమావేశం ప్రజల్లో హాస్యాస్పదంగా మారిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 144 డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల విషయంలో గతంలో జరిగిన లావాదేవీలు, బేరసారాల గురించి కూకట్‌పల్లి ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నిజమైన అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లను పంపిణీ చేసిందని తెలిపారు. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి ఉపాధి కోసం కూకట్‌పల్లికి వచ్చి స్థిరపడిన పేద కుటుంబాలను అర్హత ఆధారంగా గుర్తించి ఇళ్లను కేటాయించామని చెప్పారు. అందులో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన లంబాడి పేద కుటుంబాలకు కూడా ఇళ్లు దక్కాయని, ఈ విషయాన్ని ఎమ్మెల్యే విస్మరించడం ఆశ్చర్యకరమని అన్నారు. రాష్ట్ర మంత్రులు సిఫారసు చేసిన అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడాన్ని కూడా ఎమ్మెల్యే తప్పుబట్టడం ఆయన సంకుచిత దృక్పథానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఖమ్మం లేదా ఇతర జిల్లాలకు చెందిన పేదలకు ఇళ్లు కేటాయిస్తే అభ్యంతరం చెప్పడం సమంజసం కాదని, తెలంగాణలోని ప్రతి జిల్లాకు చెందిన ప్రజలకు సంక్షేమ పథకాలపై సమాన హక్కు ఉందని స్పష్టం చేశారు.

గత పదేళ్లలో ఎమ్మెల్యే పాలనలో జరిగిన అక్రమాలపై తమ వద్ద పూర్తి వివరాలు ఉన్నాయని, కూకట్‌పల్లిలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేకనే ఆయన ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాలతో నాగార్జున నగర్‌లో నూతన వీధి దీపాల ఏర్పాటు

నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ టి. పద్మారావు గౌడ్ మార్గదర్శకత్వంలో తార్నాక డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ ప్రాంతంలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల నుంచి అందిన విజ్ఞప్తుల మేరకు సంబంధిత అధికారులతో వెంటనే సమన్వయం చేసి, ఆ ప్రాంతంలో నూతన విద్యుత్ స్తంభంతో పాటు కొత్త ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ పనులు పూర్తికావడంతో రాత్రి వేళల్లో వెలుతురు మెరుగుపడి, ప్రజల రాకపోకలకు సౌలభ్యం ఏర్పడటంతో పాటు భద్రత కూడా పెరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మురారి స్మిత కొటేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, అధికారుల సహకారంతో పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.



## 2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ -2026లో ప్రతిభ చాటిన యుక్తి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే (ప్రతినిధి):– హైదరాబాద్‌లో నిర్వహించిన 2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్––2026లో ఉప్పల్ భాగాయత్‌కు చెందిన యుక్తి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అకాడమీకి మంచి పేరు తీసుకువచ్చారు. సెన్సై రామ ఫణీంద్ర అక్కలదేవి శిక్షణలో విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలు విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అనుభవాన్ని అందించడంతో పాటు భవిష్యత్ పోటీలకు మరింత ప్రేరణగా నిలిచాయి. ఈ సందర్భంగా సెన్సై రామ ఫణీంద్ర అక్కలదేవి మాట్లాడుతూ, "విజయం కంటే ప్రతి పోటీ ఒక గొప్ప నేర్చుకునే అవకాశం. ధైర్యంగా బరిలోకి దిగి క్రమశిక్షణతో తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ప్రతి విద్యార్థి నిజమైన విజేతే. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తల్లిదండ్రులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు." అని తెలిపారు. సయుక్తి మార్షల్ ఆర్ట్స్ సంస్థ శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలను సాధించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.



## యువత మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత చదువులు చదవాలి

### – భువనగిరి డిఎస్పి రవీందర్ యాదవ్

### మత్తుపదార్థాలు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహణ

(యాదాద్రి భువనగిరి జిల్లా .. వాయిస్ టుడే బ్యూరో ):– యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ. ప్రవీణ్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు డ్రగ్స్ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో 2ఖ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ యాదవ్, పట్టణ సీఐ రమేష్, ఎస్ఐ లక్ష్మీ నరసయ్య తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె. జంగిర్, మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ, డీసీసీ కార్యదర్శి మజార్ బాయ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలు, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించి ఉన్నత చదువులు అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. మత్తు అలవాట్లకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం డీఎస్పీ రవీందర్ యాదవ్, సీఐ రమేష్ కలిసి జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బట్టు. సందీప్, రేగు.రమేష్, సన్నీ , మసూద్, నితీష్ సాయిచరణ్, జలీల్, ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### – ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ):– యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి



ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆలేరు నియోజకవర్గానికి రెండవ విడతలో అత్యధికంగా ఇళ్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన రహదారులు, తాగునీటి సౌకర్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. తదుపరి గ్రామ చేనేత సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గౌరాయిపల్లి గ్రామంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని, గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా పనిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఆలేరు నియోజకవర్గానికి ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

# ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలి

- విద్యార్థుల విజయమే మా విద్యాసంస్థల లక్ష్యం.. నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం

- క్రమశిక్షణ, కృషి, లక్ష్యసాధనే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చే మార్గం

- పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే మా విద్యాసంస్థల ప్రధాన లక్ష్యం

**ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు**

**సహస్ర జూనియర్ కళాశాలలు, డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సందవేణి వెంకటేష్**



కరీంనగర్ (వాయిస్ టుడే) : విద్యార్థి జీవితంలో ఫ్రెషర్స్ డే కొత్త ఆశయాలకు నాంది పలికే వేడుక అని, కళాశాలలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జూనియర్ కళాశాల ల, డిఫెన్సె అకాడమీ చైర్మన్ సందవేణి వెంకటేష్ అన్నారు.జూనియర్ కళాశాల--డిఫెన్సె అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం నగరం లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే పార్టీ కార్యక్రమాన్ని చైర్మన్ సందవేణి వెంకటేష్, డైరెక్టర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా అధ్యాపకులను సంప్రదిస్తూ తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల విజయమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు. గౌరవ అతిథులు డైరెక్టర్లు ఎస్.రమేష్, బి. ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ వి. రామచంద్రారెడ్డి, ఎం .భాస్కర్ మాట్లాడుతూ... ఫ్రెషర్స్ డే అనేది కేవలం స్వాగత కార్యక్రమం మాత్రమే కాదని, విద్యార్థుల జీవితంలో కొత్త ప్రయాణానికి శుభారంభమని ముఖ్య అతిథులు అన్నారు. కళాశాల దశలోనే లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని వాటి సాధన కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జూనియర్ కళాశాలలు,డిఫెన్సె అకాడమీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణను అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తోందని ప్రశంసించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివితే తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురాగలరని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి ఫ్రెషర్స్ డే, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కొత్తగా చేరిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ వారి విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సినీ నటులు చిరంజీవి, నందమూరి



బాలకృష్ణ, గెటప్‌లలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు ఆ ఇద్దరు నటుల హావభావాలు, నడక, డైలాగ్ డెలివరీని అద్భుతంగా అనుకరిస్తూ ప్రేక్షకులను విశేషంగా అలరించారు. వారి అభినయం, వేదికపై ప్రదర్శించిన ఉత్సాహభరితమైన నృత్యాలు, నటనకు విద్యార్థులు, అధ్యాపకులు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు. ఈ ప్రదర్శనలు ఫ్రెషర్స్ డే వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# సూరంపల్లిలో అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే యార్లగడ్డ ఆగ్రహం

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే గన్నవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. సూరంపల్లి గ్రామానికి ఇప్పటివరకు రూ.2.16 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మౌలిక వసతులు, పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. అదనంగా మరో రూ.55 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. గన్నవరం నియోజకవర్గంలో గత రెండేళ్లలో 9,600కు పైగా ప్రజా అర్జీలను పరిష్కరించామని, ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా గన్నవరం, బాపులపాడు మండలాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 40-50 ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు అందించామని, కొత్తపల్లి గ్రామంలోనే 200 పట్టాలు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అయితే సూరంపల్లి గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఖాతాలో సుమారు రూ.1.30 కోట్లు నిధులు ఉన్నప్పటికీ డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తొలగింపు వంటి కనీస పనులు కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో పాములు సంచరించే స్థాయిలో అపరిశుభ్ర



పరిస్థితులు నెలకొనడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గ్రామంలో ప్రత్యేక అధికారి, ఈఓ పనితీరు అత్యంత నిరాశాజనకంగా ఉందని, ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. శానిటరీ కార్మికులు ఎందుకు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదో సమాధానం చెప్పాలని అధికారులను నిలదీశారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటూ విధులను నిర్వర్తించకపోవడం ఏమాత్రం సహించబోమన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే మెమోలు జారీ చేయించి బదిలీలు కూడా చేయిస్తానని హెచ్చరించారు. సూరంపల్లి గ్రామానికి గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 617 ఓట్ల మెజారిటీ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి గ్రామాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తన పై ఉందన్నారు. గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ పనిని చేపట్టేందుకు చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఇంటింటికీ తిరుగుతున్నామని, ఈ పర్యటనలోనే గ్రామంలోని అసలు పరిస్థితులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ఇకపై గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సూరంపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు స్థానిక ఎమ్మెల్యేగా తాను క్షమాపణ చెబుతున్నానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి (వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా బిక్నూర్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ ఏపీకే (ఊ్రాఖ) ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, ఓటీపీలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే గంటలోపు 1930కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 100/112కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు పాటలు, నాటికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మధుసూదన్, జె. నరేష్, ఎస్. అనిల్, సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్, గ్రంథాలయ చైర్మన్ ఇంద్రకరణ్ రెడ్డి, బిక్నూర్ గ్రామ సర్పంచ్ రేఖ--సుదర్శన్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు రాజ్యాంగం, భారత శిక్షాస్మృతి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**హుజూర్ నగర్, సీఐ చరమంద రాజు**

హుజూర్ నగర్ :ఆగస్టు, 05 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు చదువుతోపాటు రాజ్యాంగం భారత శిక్షా స్మృతి చట్టాలపై, సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సీఐ చరమంద రాజు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని గ్రీన్ వుడ్ స్కూల్‌లో సైబర్ నేరాల నియంత్రణ మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తం గా సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు సైతం అదే స్థాయిలో పెరుగుతు న్నాయని తెలిపారు. స్మార్ట్ మొబైల్ ఫోన్ వాడకం పెరిగిన తర్వాత ఆన్‌లైన్ మోసాలు, సోష ల్ మీడియా వేదికగా జరిగే సైబర్ నేరాల పట్ల పిల్లలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా లో పరిచయమయ్యే అపరిచి త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫోన్లకు కంప్యూట ర్లకు వచ్చే అనుమానాస్పద లింక్‌లు ఫోన్ కాల్స్ వస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు యువత దుర్వ్యసనాలు ముఖ్యంగా మాదక ద్రవ్యా ల బారినపడి భవిష్యత్తును పాడుచే సుకోవద్దని హితవు పలికారు. చిరుప్రాయం లోనే మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకో వద్దని హెచ్చరించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరిగినా, లేదా అమ్మే వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమా చారం అందించి బాధ్యతగల పౌరులుగా నిలవాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చలికంటి నరేష్ ఏఎస్ఐ బలరాంరెడ్డి పాఠశాల కరస్పాండెంట్ మర్రెడ్డి, కృష్ణారావు పోలీ స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు 5 ( వాయిస్ టుడే): ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భం గా వేములవాడ పట్టణం లోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్, వివిధ కుల సంఘాల ఆధ్వర్యం లో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అలాగే రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగలను ప్రజలు ఎంతో భక్తితో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలకు తెలియజేయాలి.**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె.**

రాజన్న సిరిసిల్ల జిల్లా,గంభీరావుపేట, ఆగస్టు -05(వాయిస్ టుడే):ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి, పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1. 6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్, రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి.. రాకపోకలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పరిశీలన లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ప్రశాంత్, తహసీల్దార్ మారుతి, సర్పంచ్ అర్చన తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య యత్నం చేసిన బాధితున్ని పరార్శించిన మేడిపల్లి సత్యం

గంగాధర,ఆగస్టు 05 (వాయిస్ టుడే): నారాయణపూర్ గ్రామ సర్పంచ్ భర్త దీకొండ మధును ఆ గ్రామానికి చెందిన కొందరు తీవ్ర వేధింపుల కారణంగా మానసిక వేదనకు గురై ఆత్మహత్యాయత్నం చేసుకోగా కరీంనగర్ పట్టణ కేంద్రంలో వన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.



## డివిజన్ అధ్యక్షులు ఆగస్టు 15వ తారీకులోపు కమిటీలు నియమించాలి

**పార్టీ బలోపేతం కోసం ప్రతి నెలలో మూడుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం : వైద్యుల అంజన్ కుమార్**

కరీంనగర్,ఆగస్టు 05(వాయిస్ టుడే): డివిజన్ అధ్యక్షులు డివిజన్ కమిటీలు ఆగస్టు 15వ తారీకు లోపు పూర్తి చేసి నగర కాంగ్రెస్ కార్యాలయంలో అందజేయాలని కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. డీసీసీ కార్యాలయంలో నగర డివిజన్ అధ్యక్షుల సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ కమిటీలో మహిళలకు 33 శాతం ప్రాధాన్యత ఇస్తూ,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సామాజిక వర్గాలతో 21 మందితో కమిటీ వేయాలి.పని విభజనలో భాగంగా 10 డివిజన్లకు ఇన్చార్జిగా నియమించడం జరుగుతుంది. వీరు ఆయా డివిజన్లోని కార్యకర్తలను డివిజన్ అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను సమన్వయ పరుస్తూ బాధ్యతలు నిర్వహిస్తారు.పార్టీ పటిష్టంగా ఉంటేనే, ప్రతిష్టంగా ఉంటాం,పార్టీ మనకేం చేసిందని కాదు, పార్టీకి మనమేం చేసినామని ఆలోచించాలి,మీరందరూ నాయకులుగా ఎదగాలి,దానికోసం ప్రతి ఒక్కరు శ్రమించాలి.అధిష్టానం పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన అందరూ కలిసి అభ్యర్థిని గెలిపించుకోవాలి,పార్టీ మీ మీద నమ్మకంతో బాధ్యతలు ఇచ్చింది. మీ అందరి మీద గురుతరమైన బాధ్యత ఉంది.డివిజన్ ప్రెసిడెంట్లు,కార్యవర్గ సభ్యులు వరుసగా మూడు కార్యక్రమాలకు హాజరు కాకపోతే వారిని పదవుల నుండి తొలగించడం జరుగుతుంది.సర్ కార్యక్రమంలో భాగంగా దీన్ని ప్రతి ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకొని,అర్హులైన ప్రతి ఒక్క ఓటరును ఎన్రోల్ చేయించాలి,అనర్హులైన ఓటర్లను తొలగించే వరకు పోరాడాలి ఇది మీ బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో పర్వత మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి, మడుపు మోహన్,కామ్ రెడ్డి రామ్ రెడ్డి,వంగల విద్యాసాగర్,గంట కళ్యాణి, మూల రవీందర్ రెడ్డి, నేహాల్,ఇమ్రాన్,కిమ్ ఫహాద్, కోడూరు రవీందర్ గౌడ్,దన్న సింగ్,కుంభాల రాజకుమార్,కలీముద్దీన్, రేగొండ సందీప్,పొన్నం మధు, అమేర్, వసీం,సరిల్ల రతన్ రాజు,మిరియాల రవీందర్ రెడ్డి,మూల జైపాల్,లయక్,గడప అజయ్,కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కొలగాని అనిల్,సత్తినేని శ్రీకాంత్, బషీరుద్దీన్,అహమ్మద్ అలీ,హాజీ,సాయిని తిరుపతి,ఖదీర్,దండి రవీందర్,మంద మహేష్,ఇమ్రాన్షని,కపిల్ మాధవ్,పెంట శేఖర్,అట్టేపు వేణు,శిల్ప,రోళ్ళ సతీష్, జీలకర్ర రమేష్,చిలుక హనుమంత రెడ్డి, జ్యోతి రెడ్డి,వీర దేవేందర్, మాలోతు మహాలక్ష్మి,మాజీద్ అలీ ఖాన్,రాహుల్, అందే శంకర్,హైమద్,స్వప్న శ్రీ,పాషా పాల్గొన్నారు.

# సియంఆర్ బియ్యం అమ్ముకున్న వారిపైన పిడి యాక్ట్ పెట్టాలి

**అన్ని రైల్ మిల్లులలో విజిలెన్స్ దాడులు జరగాలి.**

**గుంజపడుగు హరిప్రసాద్**




కరీంనగర్,ఆగస్టు 05 (వాయిస్ టుడే):ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల అధికారులు పెద్దఎత్తున అక్రమాలు చేసిన వారిని వదిలి చిన్న రైస్ మిల్లుల మీద దాడులు చేసి కేసులు పెడుతున్నారని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దలు నిర్వహించిన సమీక్ష సమావేశంలో సివిల్ సప్లయ్ వ్యవస్థకు తూట్లు పొడిచిన వారిని, అనేక అక్రమాలకు అన్యాయాలకు పాల్పడిన వారిని పక్కన కూర్చోబెట్టుకుని సమీక్ష చేయడంలో అర్థం ఏమిటని వారు అన్నారు.కరీంనగర్ జిల్లాలో సివిల్ సప్లయ్ అధికారులు,కొందరు బడా రైస్ మిల్లర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని,దీనికి పూర్తి బాధ్యత అధికారులదేనని అన్నారు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని అక్రమార్కులకు కట్టబెడుతున్న కరీంనగర్ సివిల్ సప్లయ్ అధికారుల తీరుపై ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వందల ఏసీకే బకాయిలు ఉన్నప్పటికీ,2022-23 రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం వేలంలో బకాయి డబ్బులు చెల్లించని వారికి మరియు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలలో ధాన్యం నిల్వ లేనట్లు తేలిన వారు 25 శాతం పెనాల్టీ చెల్లించాలన్న నాటి సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూన్న వ్యక్తులకు మళ్లీ మళ్ళీ ధాన్యాన్ని కట్టబెట్టడంలో మతులాబు ఏమిటని వారు అన్నారు.బడా మిల్లర్లకు నిబంధనలకు విరుద్ధంగా లాభం చేకురుస్తూ సామాన్య,చిన్న రైస్ మిల్లర్లపైన మాత్రం కావాలనే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.ప్రభుత్వం కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ తీసుకోవాలని స్పష్టమైన సర్క్యులర్ జారీ చేసినప్పటికీ జిల్లాలో ఆ నిబంధనను పక్కనపెట్టి అధికారుల అలసత్వం ప్రదర్శించడం వెనుక భారీ కుట్ర కోణం దాగి ఉందని వారు అన్నారు.బడా రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వ లేకపోయినా,ఉన్నట్లు చూపించి 25శాతం పెనాల్టీ పడకుండా పెద్ద ఎత్తున షిఫ్టింగ్ చేస్తూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారుల పైన ఆధారాలతో సహా పిర్యాదు చేస్తామని అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి,సమగ్ర విచారణ జరిపించి,ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులపై మరియు మిల్లర్లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అంకం శివరాణి,జిల్లా నాయకులు రంగరవేణి లక్ష్మణ్,శ్రీరాముల రమేష్,కుతాడి శ్రీనివాస్,గర్షకుర్తి విద్యాసాగర్,నూతి చరణ్ పాల్గొన్నారు.



## వివేకానందలో ఘనంగా బోనాల సంబరాలు

కరీంనగర్,ఆగస్టు 05(వాయిస్ టుడే):స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను కళాశాల ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ఆచారాలకు బోనాల పండుగ ఒక నిదర్శనమని.ఆ తల్లి చూపులు ఎల్లప్పుడూ అందరిపై ఉంటాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్,ఎ.వో బండి శ్రవణ్ కుమార్,ఏసివో బండి సంపత్ కుమార్,కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ ఆర్ గోపికృష్ణ,మేనేజ్ మేంట్ విభాగాధిపతి డాక్టర్ అబ్దుల్ సలీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి. సాగర్,బి.మహేష్,ఎన్.శ్రీనివాస్, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు



## సాగునీటి విడుదలతో రైతుల సంతోషం రైతు శ్రేయస్సే కాంగ్రెస్ లక్షం

**వైద్యుల అంజన్ కుమార్**

**కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకుల హర్షం**

కరీంనగర్ రూరల్,ఆగస్టు05 (వాయిస్ టుడే): రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రథమ కర్తవ్యమని,ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావంతో ఇబ్బంది పడుతున్న రైతుల కష్టాలు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి విడుదల చేసి కొత్తపల్లి మండలంలోని 6 గ్రామాల చెరువులను నింపి పంటలకు నీరు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు వైద్యుల అంజన్ అన్నారు. కొత్తపల్లి మండలం నాగుల మల్యాల కొత్త చెరువుకు ఎల్లంపల్లి నీరు చేరడంతో మండల నాయకుల ఆధ్వర్యంలో నగర కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్,మండల అధ్యక్షుడు స్వామి గౌడ్ చెరువులో గంగమ్మ తల్లికి పూజలు చేసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వర్షాలు కురవాలని భక్తి శ్రద్ధలతో కొండగట్టు అంజన్న గిరి ప్రదక్షణ చేయడంతో పుష్కలంగా వర్షాలు కురుస్తూ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారిందని,ఆ నీటిని వరద కాలువ ద్వారా కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాల చెవులు నింపి రైతుల నీటి కష్టాలను తీరుస్తున్న ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు,ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మడుపు మోహన్, కామరెడ్డి,రాంరెడ్డి,తిరుపతి,అమరిశెట్టి కనకయ్య, గుంటూరు మురళి,మల్యాల రాజా గౌడ్,సుంకే రాజగోపాల్,నాంపల్లి రమ్మయ్య, బండపల్లి చందు,పెంట శేఖర్, వెన్నం శ్రీనివాస్,కుమ్మరి నాగయ్య, దేవదాస్,శంకర్,నరేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్‌లో ఘనంగా ఆషాఢమాస గోరింటాకు పండుగ



జమ్మికుంట ఆగస్టు 5 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామం లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో ఆషాడమాసం సందర్భంగా విద్యార్థులకు గోరింటాకు పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గోరింటాకును తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు వివరించినారు. తాజా మైదాకులను తీసుకొని పూర్వకాలంలో రోలు రోకలితో మైదాకు తయారుచేసి మహిళలందరూ ఒకరికొకరు తమ చేతులకు ఈ గోరింటాకుతో అలంకరణ చేసుకుంటారు. కొన్ని సందర్భాలలో కాళ్లకు కూడా అలంకరించుకుంటారు. ఈ పండుగను లక్ష్మీదేవి లేదా గౌరీ దేవితో కూడా ఈ మైదాకు పండుగను పోల్చుతారు .ఈ సందర్భంగా విద్యార్థులు జానపద పాటలు పాడుతూ ఆడుతూ చాలా ఆనందంగా గడిపినారు. గోరింటాకు లోని ఆకుపచ్చ రంగు సస్యశ్యామలత్వానికి ప్రతీకగా భావిస్తారు. జీవన శక్తికి ప్రతీక గా చూస్తారు. గోరింటాకు ఎంత ఎక్కువ ఎర్రటిరంగు పండితే అంత సౌభాగ్యానికి సూచిక గా భావిస్తారు. సైన్స్ పరంగా ఈ ఆషాడ మాసంలో వాతావరణం ఉడకపోతను, వేడిని తగ్గించడానికి ఈ గోరింటాకు ఉపయోగపడుతుందని ఆయుర్వేద గ్రంథాలు తెలుపుతున్నాయి. ఆషాడ మాసంలో కొత్త కోడండ్లు కూడా తమ పుట్టింటికి వెళ్ళిన సందర్భం గా అన్నా చెల్లెలు అక్క తమ్ముడు కలిసి ఈ గోరింటాకు వేడుకను తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవంగా జరుపుకోవడానికి అవకాశం కల్పించినదె ఈ ఆషాడ మాసంగా సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా దీనిని భావి స్తారు. ఈ గోరింటాకు పండుగ ప్రధాన సందేశం సౌభాగ్యత్వానికి కుటుంబ ఐక్యతకు ప్రకృతిని గౌరవించేందుకు నిదర్శనంగా భావిస్తారని ప్రధానోపాధ్యాయులు




# హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి నివాళి**

**గ్రామాల్లో రైతులకు ఇబ్బందులు ఉంటే ముఖ్యంగా యూరియా ఇబ్బంది ఉంటే నాదృష్టికి తీస్కొని రండి -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజూరాబాద్ ఆగస్టు 5 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి కి మౌనం పాటించి నివాళి అర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న పంటల పరిస్థితి, సాగునీటి కొరత, రైతులకు ఎదురవుతున్న యూరియా సమస్యలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందా, పంటలకు సాగునీరు అందుతున్నదా, ఏయే ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందనే అంశాలపై నాయకులతో వివరంగా చర్చించారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు, బూత్ స్థాయి కార్యకలాపాలను పటిష్టం చేసి పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పాటు చేయాలని అన్నారు. SIR ఓటర్ ప్రక్రియలో పాల్గొన్న బూత్ ఏజెంట్లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి పక్షాన నిలబడాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్దర్ వర్ధంతి నివాళి కార్యక్రమం పోస్టర్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 6 (వాయిస్ టుడే న్యూస్): ప్రజాకవి, ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గద్దర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించనున్న ఘన నివాళి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం తెలంగాణ సచివాలయంలో విడుదల చేశారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 6న సాయంత్రం 4 గంటలకు రవీంద్రభారతి, హైదరాబాద్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. తెలంగాణ సచివాలయ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ సచివాలయ అధికారుల సంఘం, తెలంగాణ సచివాలయ ఉద్యోగుల క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ, తెలంగాణ సచివాలయ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, తెలంగాణ సచివాలయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమారుడు, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్య కిరణ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గద్దర్ కేవలం కళాకారుడు మాత్రమే కాదని, ప్రజల గుండె చప్పుళ్లను తన గాత్రంతో పలికించిన మహోన్నత ప్రజాకవి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ యోధుడు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ఆయన గానం, సాహిత్యం, జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నివాళి కార్యక్రమానికి హాజరై గద్దర్ ఆశయాలకు సంఘీభావం తెలియజేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.




పోస్టర్ విడుదల కార్యక్రమంలో తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార సంఘం అధ్యక్షుడు రేండ్ల రాజేష్, తెలంగాణ సెక్రటేరియట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. సురేష్ కుమార్, తెలంగాణ సచివాలయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగదొడ్డి శ్రీనివాసులు, తెలంగాణ సచివాలయ ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి. ప్రశాంత్ కుమార్, క్రెడిట్ సొసైటీ కార్యదర్శి టి. స్వరన్ రాజ్, ఉపాధ్యక్షుడు టి. జయ హరి గౌడ్, తెలంగాణ సచివాలయ ఉద్యమకారులు కే. శ్రీనివాసరావు, ఎన్. సురేష్ కుమార్, టి. వెంకటరమణ, బి. సోమన్న, రమేష్, కిషోర్ కుమార్, సొసైటీ డైరెక్టర్ మఠం రవీంద్ర కుమార్, కే. రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భగత్ నగర్ పోచమ్మ తల్లి బోనాల పండుగ కరపత్రాలు ఆవిష్కరించిన యాదగిరి సునీల్ రావు

కరీంనగర్,ఆగస్టు 05(వాయిస్ టుడే): నగరంలోని భగత్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్న పోచమ్మ తల్లి బోనాల పండుగ కరపత్రాలను (పాంప్లెట్స్) బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను భగత్ నగర్ మున్నూరు కాపు కుల బాంధవులు ఐకమత్యంగా నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో భగత్ నగర్ ప్రాంత ప్రజలతో పాటు కరీంనగర్ నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ బోనాల ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.09-08-2026 (ఆదివారం) రోజున భగత్ నగర్‌లో బోనాల పండుగ జరుపబడుతుందని తెలిపారు. ఉదయం 10-00 గంటలకు బోనాల శోభాయాత్ర ప్రారంభమై,భగత్ నగర్ గోదాంలోని పోచమ్మ దేవాలయానికి చేరుకుంటుందని,అక్కడ పట్టం వేసి బోనాలు చెల్లించడంజరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో భగత్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం బాధ్యులు మెంగనీ వెంకన్న,తోట వెంకట రాములు,రుద్ర ఆంజనేయులు,గంప మొండయ, వంగ సుధాకర్,కర్ర సత్యం,పెంట వీరయ్య,బరిగల తిరుపతి,వాసాల రామచంద్రం పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నీట మునిగిన 26వ డివిజన్‌ను పరిశీలించిన మేయర్, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్,ఆగస్టు 05 (వాయిస్ టుడే): నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా 26వ డివిజన్ సుభాష్‌నగర్‌లోని ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తో కలిసి కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ బాధిత కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో సంబంధిత మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిస్తేనే ఘనత, ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత

**మేయర్ కొలగాని శ్రీనివాస్**




కరీంనగర్,ఆగస్టు 05 (వాయిస్ టుడే): జీవితం జీవించడానికే గానీ ఆత్మహత్యలకు కాదు అని, ఎలాంటి కష్టాలు ఎదురైనా ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వైఫల్యాలను తాత్కాలికంగా భావించి,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని జీవితంలో విజయం సాధించాలని ఆయన సూచించారు.గెలిస్తేనే నిజమైన ఘనత లభిస్తుందని, ఆత్మహత్య సమస్యను సమాజమంతా కలిసి ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్,కరపత్రాలను మేయర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా గత 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యల నివారణ కోసం నిరంతరం కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది ప్రాణాలను కాపాడడం అభినందనీయమన్నారు.సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇటీవల పోలీసు శాఖలోచోటుచేసుకుంటున్న ఆత్మహత్యల ఘటనలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర పోలీసు డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో పోలీసు సిబ్బందికి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడం మంచి నిర్ణయమన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా విస్తృత స్థాయిలో మానసిక ఆరోగ్య,ఒత్తిడి నిర్వహణ, ఆత్మహత్యల నివారణపై కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు.ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్,ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ,ఆత్మహత్య ప్రయత్నం చేసే వ్యక్తుల పట్ల సమాజం మరింత సానుభూతితో వ్యవహరించాలని అన్నారు. అలాంటి వ్యక్తులకు మానసిక ధైర్యాన్ని నింపడం,వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఒక వ్యక్తికి అన్ని మార్గాలు మూసుకుపోయినట్లు అనిపించినప్పుడు మాత్రమే ఆత్మహత్య అనే ప్రమాదకర ఆలోచన కలుగుతుందని,అలాంటి సమయంలో 'మేమున్నాం' అనే భరోసా కల్పిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. ఆత్మహత్యలను నివారించడంలో కుటుంబ సభ్యులు,స్నేహితులు, ఉపాధ్యాయులు,సహచర ఉద్యోగులు,సామాజిక సంస్థలు, వైద్య నిపుణులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. మానసిక ఒత్తిడి,నిరాశ, ఒంటరితనం వంటి సమస్యలను చిన్నచూపు చూడకుండా అవసరమైన కౌన్సెలింగ్,వైద్య సహాయం పొందేలా ప్రోత్సహించాలని తెలిపారు.

# వీణవంక అభివృద్ధిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరిన సమీక్ష

**అధికారుల సమాధానాలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం**

**రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి.. ఆరు గ్యారంటీలు అమలు చేయాలి**

**ఇసుక క్వారీలతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి**




వీణవంక ఆగస్టు 5 (వాయిస్ టుడే): వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని వ్యవసాయం, హార్టికల్చర్, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, నీటిపారుదల, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజరుకావాలని సూచించారు. రైతులకు యూరియా కొరత లేకుండా అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని, సాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. రైతుబంధు, రైతుబీమా వివరాలు అధికారులు తీసుకురాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు హామీ ఇచ్చిన తులం బంగారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24గంటల కరెంట్ కు బదులు 14గంటలు ఇవ్వడం రైతులను మోసం చెయ్యడం అవుతుంది అన్నారు. ఇసుక క్వారీల కారణంగా దెబ్బతిన్న రోడ్లను గుర్తించి, గుంతలను పూడ్చి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి నిరంతరాయంగా తాగునీరు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు న్యాయం చేయాలని సూచించారు. పామాయిల్ సాగును ప్రోత్సహించాలని, రైతులకు ఎరువులు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని , సమావేశంలో తీర్మానం రైతుల సాగునీటి అవసరాల కోసం కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయాలని, న్యూట్రిషన్ కిట్లను తిరిగి ప్రారంభించాలని యాప్ ద్వారా కాకుండా షాప్ ద్వారా ఇవ్వాలి అని తీర్మానం చేసారు. వీణవంక మండల రైతులకు ప్రయోజనం చేకూర్చే కల్వల ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు

ప్రజా సంక్షేమమే లక్ష్యం. అధికారులు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలి. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత. ఇకపై ప్రతి నెల గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తా. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆర్వీ ప్రకాష్, తహసీల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఏఈలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాజేష్ ఠాకూర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు



జమ్మికుంట ఆగస్టు 5 (వాయిస్ టుడే): బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సమాజ సేవే లక్ష్యంగా, పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా ఉంచి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంటలోని బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప దానం మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒకసారి అయినా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం జమ్మికుంటలోని ఆబాది ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాజేష్ ఠాకూర్ ఎల్లప్పుడూ సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పార్టీ బలోపేతంతో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జమ్మికుంట టౌన్ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, కొమురయ్య, రాకేష్ ఠాకూర్,అడువల శ్రీధర్, రాయబారపు సురేష్ , రామంచ రాజేష్, గణేష్ అదులపురం శ్రీనివాస్ , స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం రాజేష్ ఠాకూర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు.




## యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేట్‌లో అవకాశం కల్పిస్తాం

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి,తెలంగాణ ఇంచార్జీ రోషిణి జైశ్వాల్**

కరీంనగర్,ఆగస్టు 05(వాయిస్ టుడే): యూత్ కాంగ్రెస్ లో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని,త్వరలో చేపట్టే నామినేట్ పోస్టుల్లో అవకాశం కప్పిస్తామని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి,తెలంగాణ ఇంచార్జీ రోషిణి జైశ్వాల్ అన్నారు. కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్ అధ్యక్షులు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రోషిణి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ,థామస్,కరీంనగర్ జిల్లా ఇంచార్జి తేజస్విని,జోసెఫ్,జిల్లావైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు,అసెంబ్లీ అధ్యక్షులు అట్ల అనిల్,కృప సాగర్,నగర అధ్యక్షులు విశాల్, వివిధ కమిటీ బాధ్యులు ఫహద్, తల్లపెల్లి శ్రీకాంత్,తోర్తి అరవింద్, జక్కుల అఖిలేష్,బుర్ర రాహుల్ పాల్గొన్నారు



## మహిళా సాధికారతకు కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయం

**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

కరీంనగర్,ఆగస్టు 05(వాయిస్ టుడే): నగరంలోని 12వ డివిజన్ రామచంద్రపూర్ కాలనీ అభయ మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభయ మహిళా సాధికార కేంద్రం మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించి,అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేసింది. నగర మేయర్ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి,వారి స్వయం ఉపాధి మరియు ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.మహిళా సాధికారతకు సేవలందిస్తున్న అభయ మహిళా సాధికార కేంద్రం నిర్వాహకులను మేయర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చొప్పరి జయశ్రీ వేణు,అభయ మహిళా సాధికార కేంద్రం నిర్వాహకులు బాలచంద్ర స్వామీజీ, మహిళలు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
గురువారం 6 ఆగస్టు 2026

# స్టడీ సర్కిల్‌లు లేకపోవడంతో ఉద్యోగాసాధానలో నిరుద్యోగులకు చాలా అన్యాయం

**బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 05: ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ ప్రకటించడం జరిగింది అందులో నుండి టీజీపీఎస్సీ ద్వారా మూడు లేదా నాలుగు నోటిఫికేషన్లు తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంనాడు కూడా రావడం జరిగింది అంతవరకు సంతోషంగా ఉన్నా నిర్మల్ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులకు స్టడీ సర్కిల్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు హైదరాబాద్ లేదా నిజామాబాద్ వెళ్లి కోచింగ్ లు తీసుకోవాలంటే రూపాయలు లక్షలు ఖర్చు కావడం జరుగుతుంది దీనివల్ల నిరుపేద నిరుద్యోగులకు చాలా కష్టతరం కావడం వల్ల వాళ్లు ఉద్యోగాలు సాధించడంలో చాలా అన్యాయం జరుగుతుంది గతంలో తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఒక బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయగా మరికొన్ని కొత్త జిల్లాల కూడా స్టడీ సర్కిల్ ఇవ్వడం జరిగింది కానీ నిర్మల్ జిల్లాలో వందకు 70% ఉన్నటువంటి బీసీ నిరుద్యోగ యువతకు ఇక్కడ బీసీ స్టడీ సర్కిల్ లేకపోవడంతో నిరుద్యోగ బిసి యువతకు మరియు నిరుద్యోగులకు చాలా అన్యాయం జరుగుతుంది బాసర సరస్వతి అమ్మవారు కొలువైనటువంటి నిర్మల్ జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరంగా ఉంది వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ల కంటే ముందే నిర్మల్ జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్ తో పాటు మరికొన్ని స్టడీ సర్కిల్ అని కూడా ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుంది



## కరీంనగర్ కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**బోనమెత్తిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**

కరీంనగర్,ఆగస్టు 05 (వాయిస్ టుడే):నగరంలోని కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో కరీంనగర్ నగర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,సిరిసంపదలతో ఉండాలని మేయర్ ప్రార్థించారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని,యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని,ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు,ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే విశిష్టమైన పండుగ అని మేయర్ పేర్కొన్నారు. కళాకారులు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మన పండుగలు సమాజంలో ఐక్యత,సోదరభావం, పరస్పర సహకారాన్ని పెంపొందిస్తాయని, భావితరాలకు సంప్రదాయాలను అందించడంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు, యువకులు, కళాకారులతో మేయర్ మమేకమై వారి అభినందనలు స్వీకరించారు.సంప్రదాయ డప్పు వాయిద్యాలు, భక్తి గీతాల నడుమ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కరీంనగర్ నగరంలో బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు, కళాకారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు,మున్సిపల్ సిబ్బందికి మేయర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు,కళాకారులు, మహిళలు,భక్తులు,స్థానిక ప్రజాప్రతినిధులు,యువకులు మరియు కాలనీవాసులు పాల్గొని బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

## టాస్క్ లేని టాస్క్ పోర్స్ యదేచ్ఛగా ఇసుక అక్రమ డంపింగ్

**చోద్యం చూస్తున్న అధికారులు, టాస్క్ ఫోర్స్**

కరీంనగర్ రూరల్,ఆగస్టు 05 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మానేరు నది నుండి యదేచ్ఛగా పట్టపగలే ఇసుక అక్రమ రవాణా చేస్తూ,గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేస్తున్నా టాస్క్ ఫోర్స్ సభ్యులు గానీ,అధికారులు గానీ కనీసం సోదాలు చేయకపోవడం ఏంటి అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.తూతూ మంత్రంగా అధికారులు మొక్కుబడి తనిఖీలు నిర్వహిస్తూ పరోక్షంగా ఇసుక అక్రమ రవాణాను దారులు తీరుస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొత్తపల్లి మండలం బావుపేట,ఎలగంధల్, నాగుల మల్యాల,ఖాజీపూర్, బద్దిపల్లి,కమాన్పూర్ గ్రామాల్లో ఇసుక అక్రమంగా నిల్వ చేసి అధికారుల కళ్ళు కప్పి పట్టపగలే నగరానికి ట్రాక్టర్లతో తరలిస్తున్న అడిగే నాథుడే లేరు అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక నిల్వలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రీ సర్వే ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 05: రీ సర్వే నిర్వహణ ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం సోన్ మండలం న్యూ పోచంపాడ్ గ్రామానికి చెందిన వ్యవసాయ భూముల్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టింది అన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని తెలిపారు. రీ సర్వే నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రైతులు అందుబాటులో ఉండాలని చెప్పారు. రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత అధికారుల బృందం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామానికి సంబంధించి భూముల వివరాలు, చేపట్టిన సర్వే వివరాలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన రైతు భూమి రీ సర్వే ప్రక్రియను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. ఎకరం భూమి సర్వే చేయడానికి సుమారు ఎంత సమయం అవసరం అవుతుంది అనే వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను మొత్తం పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి ల్యాండ్ సర్వే రికార్డ్ నరసింహమూర్తి, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ సాగర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతులతోనే అధిక దిగుబడులు

**వ్యవసాయ శాఖ అధికారులు**

ఝరాసంగం, ఆగస్టు 5 (వాయిస్ టుడే) : రైతులు పంటల యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు....బుధవారం ఝరాసంగం మండలంలోని సిద్ధాపూర్ రైతు వేదికలో పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోయాబీన్, కంది, పెసర, మినుము, పత్తి పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే (ఖఎఖ) శాస్త్రవేత్త రమేష్, వ్యవసాయ అధికారి (టెక్నికల్) వినోద్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన మొక్కల సాంద్రత నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, సమగ్ర పురుగు, తెగుళ్ల యాజమాన్యంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. పంటల పెరుగుదల దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, రైతులు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని కోరారు.



## సైబర్ జాగృతి దివస్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 05: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ప్రజల్లో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహిస్తున్న “సైబర్ జాగృతి దివస్” కార్యక్రమంలో భాగంగా, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ “సైబర్ జాగృతి దివస్” పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అత్యాధునిక పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, నకిలీ వెబ్‌సైట్లను ఓపెన్ చేయవద్దని ప్రజలకు సూచించారు. అలాగే పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాల కోసం సిద్ధం కావాలని, సమయాన్ని వృథా చేయకుండా వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. చెడు అలవాట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జూదం వంటి వాటికి దూరంగా ఉండి జీవితాన్ని ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు.

ఇటీవల విడుదలైన ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ల నేపథ్యంలో స్థానికంగా ఆసక్తి కలిగిన యువతకు రన్నింగ్, శారీరక దారుఢ్య పరీక్షలు, పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్, దీపక్,సాయి కుమార్, ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన శిశువుకు తల్లిపాలే తొలి వారం సర్పంచ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే )ఆగస్టు 05: నిర్మల్ జిల్లా సోన్ మండలం గాంధీనగర్‌లో బుధవారం అంగన్వాడి స్కూల్లో తల్లిపాల వార్షికోత్సవాలు సర్పంచ్ ఆమని బసవరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా చిన్న పిల్లలకు అన్న ప్రసన నిర్వహించి. వారికి క్రమ తప్పకుండా పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ సూచించారు. ఆరోగ్యవంత మైన శిశువుకు తల్లిపాలే తొలివరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆమని బసవరాజు అంగన్వాడీ టీచర్ వినోద ఆశా వర్కర్లు వసంత పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి వెడ్మ బొజ్జు పటేల్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 05: ఖానాపూర్: ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గ్రామాల్లోని సమస్యలు సర్పంచ్ లను అడిగి తెలుసుకున్నారు,వెంటనే అధికారులను వివిధ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.సమావేశంలో వివిధ శాఖల నుండి హాజరైన అధికారులను,శాఖల వారీగా సమస్యలను తెలుసుకున్న ఆయన,గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వర్ష కాలంలో ఏర్పడే విద్యుత్,రోడ్లు,వ్యవసాయం,వైద్యం,మంచి నీరు తదితర అంశాల పైన సుదీర్ఘంగా సమీక్ష జరగగా.గ్రామాల్లో 100% జల సిరి ద్వారా ఇంకుడు గుంతలు నిర్మించుకొని గ్రామ అబివృద్ధికి సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పనులు పూర్తి చేసుకోవాలి అన్నరు.అధికారులు ఎప్పటికీ అప్పుడు సర్పంచ్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.అంగన్వాడీ నియామకాల్లో రూల్ పోసిషన్ పాటించాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.వర్ష కాలం దృశ్య వీధి దీపాలు,శానిటేషన్ పట్ల ప్రత్యేక చొరవ చూపాలన్నారు,సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,తహసిల్దార్,ఎంపీడీఓ,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 05: నిర్మల్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రోజు మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో “సైబర్ క్రైమ్” పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎల్. వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఎలా ఉండాలో సవివరంగా వివరించారు. తెలియని నంబర్ల నుంచి ఫోన్ కాల్స్ వస్తే జవాబు ఇవ్వకూడదని మరియు ఎవరైనా ఓటిపి అడిగితే స్పందించకూడదని చెప్పారు. మీ బ్యాంకు ఖాతా నుంచి మీకు తెలియకుండా డబ్బులు విత్ డ్రా అయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కు కాల్ చేయాలని చెప్పారు. నిర్మల్ గ్రామీణ ఎస్సై లింబాద్రి మాట్లాడుతూ మీ పిన్ నంబర్లు మరియు పాస్వర్డ్ ఎవరికి చెప్పకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. అదే విధంగా సైబర్ క్రైమ్ ఎస్సై ముత్యం మాట్లాడుతూ అమ్మాయిలు తమ ఫోటోలను స్టేటస్ గా పెట్టుకోకూడదని మరియు తమ ఫోటోలను వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయకూడదని వాటిని సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీమతి సిద్ధ పద్మ గారు సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి హేమలత గారు మట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కల్పించాలని కోరారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం: ఎమ్మెల్యే ఏలేటి

**- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ.**

**- సిటీ స్కాన్, ఎక్స్‌రే సమస్యలపై అసహనం.**

**- రూ.25 కోట్ల క్రిటికల్ కేర్ భవనం త్వరలో ప్రారంభం.**

**ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన.**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 05: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరును సమీక్షించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఇతర సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ సిటీ స్కాన్ యంత్రం పనిచేయకపోవడం, ఎక్స్‌రే ఫిలింల కొరత ఉండడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సిటీ స్కాన్ మరమ్మతులు చేపట్టడంతో పాటు ఎక్స్‌రే ఫిలింల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 25 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ ఆసుపత్రి భవనం పూర్తయిందని, ప్రారంభోత్సవం అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దీంతో జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రోగులతో ఆప్యాయంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ స్థానిక కౌన్సిలర్ గంజి రాజు, కౌన్సిలర్లు జింక సూరి, శ్రీరామోజు నరేష్, ఈశ్వర్, అర్జున్, విఠల్, సూరజ్, సాత్విక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, బీజేపీ నాయకులు జుట్టు దినేష్, జాప ప్రసాద్, కందుల హరీష్, అచ్యుత్ రావు, తో పాటు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**